ఆంధ్రజ్యోతి
బుధవారం, 3 ఆగస్టు 2011

# డీడీఎస్ కమ్యూనిటీ మీడియా ట్రస్టుకు అవార్డు

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆన్‌లైన్, సిటీబ్యూరో): దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ కమ్యూనిటీ మీడియా ట్రస్టుకు అంతర్జాతీయ స్థాయి పోటీలో 'అవుట్ స్టాండింగ్ వర్క్ బియాండ్ ది కాల్ ఆఫ్ డ్యూటీ' అనే ప్రశంసా పత్రం లభించింది. 2011 కమ్యూనికేషన్ ఫర్ సోషల్ చేంజ్ అవార్డుకు అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో 22 దేశాలకు చెందిన అత్యున్నత సేవలు అందిస్తున్న 60 సంస్థలు పాల్గొన్నాయని డీడీఎస్ డైరెక్టర్ సతీష్ తెలిపారు. ఇందులో డీడీఎస్ కమ్యూనిటీ మీడియా ట్రస్టు చేస్తున్న విశిష్ట కృషికు ఈ అవార్డు దక్కిందన్నారు.